# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పాలకులు కృషి చేయాలి

- ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా జర్నలిస్టుల పాత్ర కీలకం.
- త్వరలో ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి కృషి.
- ఇప్పటికే గుర్తించిన పది ఎకరాల స్థలానికి త్వరలో రక్షణ గోడ.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం / అక్టోబర్ 2 / అక్షరం న్యూస్–: జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా కోరారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమరశంఖంలో భాగంగా ఐడిఓసి సమీపంలోని ధర్నా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి షాషా హాజరయ్యారు. టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాగు వెంకటరత్నం, జునుమాల రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు వెలుగులోనికి తీసుకొచ్చే జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రజా స్వామ్యానికి నాల్గో స్తంభంగా నిలుస్తూ నిత్యం ప్రజల వక్షాన నిలుస్తున్న జర్నలిస్టుల సంక్షేమం భద్రత హక్కుల పరిరక్షణకై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని, జర్నలిస్టుల జీవన ప్రమణాలు మెరుగుపడేలా ప్రభుత్వాలు సంక్షేమ చర్యలు చేపట్టాలన్నారు. ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కృషి చేసిన నాడే వారినిజమైన హక్కులను పాలకులు కాపాడినట్లు అవుతుందని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అసెంబ్లీ లో పలుమార్లు ప్రస్తావించారని చెప్పారు. సింగరేణి హెడ్ ఆఫీస్ ప్రక్కకు 10 ఎకరాల స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల కాలనీకి ఇచ్చేందుకు సిద్ధం చేసి పెట్టామని, ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు కోసం ఆ స్థలాన్ని వినియోగించాలని చూసినప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఆ స్థలాన్ని జాగ్రత్త చేస్తున్నామని తెలిపారు. ఎన్ని సమస్యలున్నా అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సమస్యలపై అనేక వార్తలు రాస్తున్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో రాజకీయ పార్టీలన్నీ చిత్తశుద్ధితోనే ఉన్నాయని, బిపిఎల్ కోటాలో ఆ స్థలాన్ని కేటాయించేందుకు కృషి జరుగుతోందన్నారు. జర్నలిస్టుల సంఘాలు ఒక ప్రత్యే కమిటీగా ఏర్పడి అర్హులైన వారందరి పేర్లతో జాబితాను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అనంతరం మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఇళ్ల స్థలాల సమస్య త్వరలో ఓ కొలిక్కివ వచ్చే అవకాశం ఉందన్నారు. కేటాయించిన స్థలానికి ముందుగా రక్షణ కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని, జర్నలిస్టు సంఘాలన్నీ ఒక తాటిపైకి రావాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిలక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, తాను స్వయంగా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత పాలకులు పదేళ్లపాటు జర్నలిస్టుల సమస్యలను

గాలికొదిలేశారని యద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, బిఆర్ఎస్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ , బిజేపి, జైభీమ్రావ్ భారత్ పార్టీ ప్రతినిధులతో పాటు ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు దుద్దుకూరి రామారావు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు నవీన్, నాగచంద్ర, ప్రింట్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు వందా సత్యానంద్, శంకర్, చంద్రశేఖర్, డివిజన్ అధ్యక్షులు అబ్బురామ్, కార్యదర్శి నక్క శ్యామ్సన్, పినపాక నియోజకవర్గ కార్యదర్శి బర్ల జోషి, జులూరుపాడు మండల కార్యదర్శి సిహెచ్ నర్సింహారావు, జిల్లా, డివిజన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డా. నయీమ్ ఖురేషి కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పుట్టినరోజు వేడుకలు..

- జిల్లా వ్యాప్తంగా సాబీర్ పాషా పుట్టినరోజు వేడుకలు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / కోత్తగూడెం / అక్టోబర్ 02/ అక్షరం న్యూస్ –:

జనహృదయనేత పేదల పెన్నిధి జిల్లా రథసారధి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాష పుట్టినరోజు వేడుకలు రాష్ట్ర మైనారిటీ నాయకులు డా. నయీమ్ ఖురేషి కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు మైనార్టీ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, ఘనంగా సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో వెలగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, మాజీ కౌన్సిలర్ సిపిఐ పట్టణ నాయకులు ఎండీ యూసుఫ్,ఏ డబ్ల్యూ ఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి అమీర్ ఖాద్రి. హాజీ రంజాన్ ఖాన్, జాఫర్ ఖురేషి, 54 డివిజన్ గౌస్, అంకుష్,డా.షైక్ ఖలీల్, డా. షైక్ ఖాదర్, ఎండీ వసీమ్ జల్లేపల్లి కాశీ విశ్వనాథం, మంచికంటి వెంకయ్య, కూర శ్రీధర్ అబ్దుల్లా, షమీయుద్దీన్, ఎండీ అఫ్జల్, జుబేద్ ఆలం, రహీం ఖురేషి, తాజ్, బాబు జానీ ఖాన్, ఎండీ.జమాల్, ఎండీ జహీర్ అలీ, ఉర్దూ ఘర్ మేనేజర్ బాబర్, ఉర్దూ ఘర్ గౌస్, శామీమ్, నస్రీన్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లాలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి పర్యటన..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 2 (అక్షరం న్యూస్)

ఖమ్మం:రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో శనివారం పర్యటిస్తారు. తొలుత ఉదయం 10:10 గంటలకు నేలకొండపల్లి మండలంలోని కట్టు కాచారంలో పాలేరు వాగు పై నిర్మించిన చెక్ డ్యామ్ ను ప్రారంభిస్తారు. ఆ తర్వాత బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, మండల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తారు. ఆ తర్వాత అప్పల నరసింహపురంలో ఓ కుటుంబాన్ని పరామర్శిస్తారు. మధ్యాహ్నం 12:30 గంటలకు సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామంలో శ్రీ షిరిడి సాయి జన మంగళం ట్రస్ట్ సహకారంతో కేన్సర్ స్క్రీనింగ్, అవగాహన మరియు హెచ్ పి వి టీకా కార్యక్రమంలో పాల్గొంటారు. సత్తుపల్లి మండలం గంగారం, సత్తుపల్లి పట్టణంలోని పలు వార్డుల్లో, కల్లూరు 17వ వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతారు. సాయంత్రం 4:30 గంటలకు తల్లాడ మండలంలోని పినపాక ఎస్సీ కాలనీలో లబ్ధిదారులకు ఇంటి స్థలాల పట్టాలు పంపిణీ చేస్తారు. ఏదులాపురం మున్సిపాలిటీ నాయుడుపేటలో టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ ను ప్రారంభించి, ఆ తర్వాత సాయంత్రం 6 గంటల నుంచి ఖమ్మం రూరల్ మండలం తీర్థాల, నగరంలోని త్రీ టౌన్ ప్రాంతాల్లో పలు కుటంబాలను పరామర్శిస్తారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



మంచిర్యాల జిల్లా/ మందమర్రి, అక్టోబర్ 2/ అక్షరం న్యూస్ –:

భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం సొసైటీ వ్యవస్థాపకుడు షేక్ అజీముద్దీన్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, దేశ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా మాట్లాడుతూ 'జై జవాన్ – జై కిసాన్' నినాదంతో ప్రజల్లో ఎనలేని స్ఫూర్తిని నింపి, నిరాడంబరతకు ఆయన మారుపేరుగా నిలిచారన్నారు. దేశానికి లాల్ బహదూర్ శాస్త్రి అందించిన నిస్వార్థ సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమన్నారు. యువత ఇలాంటి మహనీయుల జయంతులను కేవలం సెలవు దినంగా (హాలిడేలా) భావించకుండా, వారు దేశం కోసం చేసిన త్యాగాలు మరియు సేవలను స్మరించుకుంటూ, వారి ఆదర్శాల బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజకుమార్, కార్యదర్శి గాండ్ల సంజీవ్, ప్రతినిధులు జావిద్ పాషా, పృధ్వి, సాయి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు




మంచిర్యాల జిల్లా/ మందమర్రి, అక్టోబర్ 2/ అక్షరం న్యూస్ –:

మందమరి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక అంగడి బజార్లోని మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్ లు మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అహింసో పరమో ధర్మ అని సాటి జీవుల పట్ల ప్రేమ కరుణ దయ చూపించాలని గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఎం.డి. హఫీజు ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కనకం రాజు, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సోతుకు ఉదయ్, మాజీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నేరువట్ల శ్రీనివాస్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా పట్టణ ప్రధాన కార్యదర్శి బండి శంకర్ గౌడ్ మాజీ పట్టణ అధ్యక్షులు మంకు రమేష్ మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి బూడిద శంకర్ పట్టణ మాజీ ఉపాధ్యక్షులు ఎండి సుకూర్ యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మాయ తిరుపతి ఎగ్జిక్యూటివ్ మెంబర్ రెడ్డి ఐలయ్య మైనార్టీ నాయకులు ఎం.డి. చోటేమియా, ఎండి యాకుబ్ ఎండి షరీఫ్, మెండ భాస్కర్ రవీందర్ లక్ష్మణ్ శేఖర్ రాజేష్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రహదారి భద్రతపై ఆటో డ్రైవర్లకు హెచ్చరిక

- సైడ్ మిర్రర్లు సరిగ్గా అమర్చుకోవాలి.
- మందమర్రి సబ్ ఇన్స్పెక్టర్ గోపతి నరేష్.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి, అక్టోబర్ 2/ అక్షరం న్యూస్ –:

మందమర్రి పట్టణ పరిధిలోని ఆటో డ్రైవర్లకు మందమర్రి సబ్ ఇన్స్పెక్టర్ గోపతి నరేష్ రహదారి భద్రత మరియు నిబంధనలపై పలు కీలక సూచనలు చేశారు. వాహనాలకు ఉండే సైడ్ మిర్రర్లను (రియర్ వ్యూ అద్దాలను) లోపలికి ముడిచి ఉంచడం లేదా సరిగ్గా లేకపోవడం వల్ల వెనుక నుంచి వచ్చే వాహనాలు కనిపించక తీవ్ర ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. సైడ్ మిర్రర్లు ఎల్లప్పుడూ బయటికి, వెనుక వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించేలా అమర్చుకోవాలని ఆదేశించారు. ఆటోకు రెండు వైపులా ఉన్న సైడ్ మిర్రర్లను మూసివేయకుండా లేదా లోపలి వైపునకు తిప్పకుండా, వెనుక ట్రాఫిక్ స్పష్టంగా చూసేలా మాత్రమే ఉంచాలన్నారు. టర్నింగ్ తీసుకునే సమయంలో మరియు ఓవర్టేక్ చేసే సమయంలో సైడ్ మిర్రర్లు చాలా కీలకమైనవి; వీటిని సరిగ్గా ఉపయోగించకపోవడం వల్ల ప్రమాదాల బారిన పడే అవకాశం ఎక్కువన్నారు. ప్రయాణికుల సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా ప్రతీ ఆటో డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి, సైడ్ మిర్రర్లు లేకుండా లేదా వాటిని సరిగ్గా ఉపయోగించని వాహనదారులపై మరియు ఆటోలపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆటో డ్రైవర్లందరూ సహకరించి, సురక్షితమైన ప్రయాణానికి కృషి చేయాలని కోరారు.

## మద్నూర్ జెడ్పీ పాఠశాలలో ఘనంగా మేగా ఉచిత వైద్యశిబిరం

- గాంధీ జయంతి సందర్భంగా సెవెన్ హిల్స్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహణ ?జుక్కల్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి నెలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తాం: ప్రజాసేవకుడు సూర్యావంశీ యాదారావ్ మాదిగ



మద్నూర్/అక్టోబర్ 02( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మేగా ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ప్రముఖ దళిత నాయకుడు, ప్రజాసేవకుడు సూర్యావంశీ యాదారావ్ మాదిగ ఆధ్వర్యంలో, సెవెన్ హిల్స్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ?ఈ సందర్భంగా సూర్యావంశీ యాదారావ్ మాట్లాడుతూ.. జుక్కల్ నియోజకవర్గ ప్రజలందరికీ గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. జుక్కల్ నియోజకవర్గం భౌగోళికంగా, ఆర్థికంగా ఎంతో వెనుకబడిన ప్రాంతమని, ఇక్కడ నిరుపేద కుటుంబాలు అధికంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. నిరుపేదలు వైద్య ఖర్చుల భారం మోయలేక అనారోగ్యం బారిన పడకూడదనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అంతేకాకుండా, జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండల కేంద్రంలో నెలకు ఒకసారి చొప్పున ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ?ఈ శిబిరంలో సెవెన్ హిల్స్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ వాగ్దేవి (వీణ ఫిజీషియన్), డాక్టర్ దివ్య భవాని (గైనకాలజిస్ట్), డాక్టర్ శ్రీనివాస్ (ఆర్థోపెడిక్), డాక్టర్ మధుకర్ (జనరల్), హన్మంత్ తదితరులు పాల్గొని రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, సలహాలు మరియు మందులు అందించారు. ?ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక వ్యాపారస్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లోని కాపర్ వైరు చోరీ



చిగురుమామిడి/అక్టోబర్ 02, అక్షరం న్యూస్,

చిగురు మామిడి గ్రామ శివారులోనీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లోని కాపర్ వైర్లు చోరీకి గురైంది. దీని విలువ రూ.30 వేల వరకు ఉంటుందని అధికారులు చెబు తున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... వ్యవసాయ బావికి సంబంధించి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఎస్ .ఎస్.165, పై 16 కె.వి. లోని కాపర్ వైర్ చోరీ కి గురయింది. గురువారం రాత్రిదొంగలు ట్రాన్స్ఫార్మర్ను కిందకి దించి అందులో ఉన్న రాగి వైరును దొంగిలించారు. శుక్రవారం ఉదయం ఆ ప్రాంత రైతులు ఈ చోరీ విషయాన్ని ట్రాన్స్కో అధికారులకు సమాచారం అందించారు. ట్రాన్స్కో చిగురుమామిడి ఏ.ఈ చంద్రశేఖర్ రెడ్డి సిబ్బందితో ఘటనా స్థలానికి చెరుకుని సందర్శించారు. చోరీపై పోలీసులకు శనివారం ఫిర్యాదు చేయనున్నట్లు ఏఈ తెలిపారు.

## జాతిపిత మహాత్మా గాంధీ కి నివాళు లర్పించిన రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల విజయభాస్కర్



భద్రాద్రి కొత్తగూడెం/ జూలూరుపాడు/అక్టోబర్02/అక్షరం న్యూస్:
జాతిపిత మహాత్మా గాంధీ 157 వ జయంతి సందర్భంగా హైదరాబాద్, చింతల్ బస్తి వైశ్య భవన్ నందు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన గాంధీ జయంతి కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి పెండ్యాల విజయభాస్కర్ గాంధీ జి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆయన సూచించారు ఆయన ఆశయాలతో నేటి యువత క్రమశిక్షణతో తమ బంగారు భవిష్యత్తు కు బాటలు వేసుకుంటూ దేశానికి మంచి పేరు తీసుకురావాలి అన్నారు ఈ కార్యక్రమంలో మహాసభ ప్రధాన కార్యదర్శి కొండ్లె మల్లికార్జున్, కోశాధికారి గణేష్ గుప్తా ,ష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇరుకుళ్ళ రామకృష్ణ, రాజకీయ విభాగం చైర్మన్ ఆగిరి వెంకటేష్, ఉప్పల భగాయత్ ,బిల్డింగ్ కమిటీ చైర్మన్ పలబట్ల ఆనంద్ కుమార్ తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి మండలంలోఘనంగా గాంధీ జయంతి వేడుకలు




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)అక్టోబరు 02 : మండలంలో జాతిపిత మహాత్మ గాంధీ152 జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగాజరిగాయి. మండల కేంద్రంతో పాటు మండలంలోని కంచనపల్లి, గబ్బెట, ఖిలాషాపూర్ గ్రామాలలో గల గాంధీ విగ్రహాలకు ఆర్యవైశ్య సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉ పాధ్యక్షుడు కూరెల్లి పెద్దఉపేందర్, శ్యాంశెట్టి శంకరయ్య, పడకంటి రవిందర్, పోకల హరిప్రసాద్, గందె రవి, తుమ్మలపల్లి సోమేశ్వర్, గందె లిరిల్ కుమార్, కూరెల్లి గౌరిశంకర్, పుల్లూరి నర్సింహులు, బచ్చు శ్రీనివాస్, గజ్జి వీరవజ్రయ్య, మెతుకు చంద్రదు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో 'డ్రా' పద్దతి పాటించాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )అక్టోబరు 02: ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరి సమక్షంలో ఇళ్ల మ జూరు కోసం 'డ్రా' పద్దతి పాటించాలని మండలంలోని ఖిలాషాపూర్ గ్రామ సభలో ప్రజలు శుక్రవారం ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. గ్రామానికి కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ల కంటే... ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన దరఖాస్తుదారులు ఎక్కువగా ఉండడంతో.. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో డ్రా పద్దతిన లబ్దిదారులను ఎంపిక చేస్తే, ఎంపికలో ఎలాంటి పైరవీలకు తావుండదని.. ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

## మల్లికార్జున ఖర్గేకు మర్యాదపూర్వక స్వాగతం



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : గుల్బర్గా పర్యటనకు వెళ్తూ హైదరాబాద్ లో కొద్దిసేపు ఆగిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి హర్కర వేణుగోపాల్ రావు ఖర్గేను కలిశారు.ఈ సందర్భంగా ఖర్గేకు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఖర్గే గుల్బర్గా పర్యటనకు బయలుదేరారు.

## సోషల్ మీడియా వైద్యం వైపు ఆకర్షించడం మానాలి ..

- జెవివి జిల్లా మహా సభలో ప్రముఖ వైద్యులు యలమంచిలి రవీంద్ర నాథ్
- జెవివి జిల్లా అధ్యక్షులుగా ఎస్ వి రమేష్, ప్రధాన కార్యదర్శి గా అలవాల నాగేంద్రం




ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ అక్టోబర్ 2 (అక్షరం న్యూస్)
సోషల్ మీడియా వైద్యం పట్ల ప్రజలు ఆకర్షించడం మానాలని ప్రముఖ వైద్యులు యలమంచిలి రవీంద్ర నాథ్ పేర్కొన్నారు. ఖమ్మం లోని మంచికంటి మీటింగ్ హాల్ లో శుక్రవారం జరిగిన జన విజ్ఞాన వేదిక ఖమ్మం జిల్లా ఆరో మహాసభలకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా వైద్యం నేడు కార్పొరేట్ శక్తుల్లోకి వెళ్లిపోతొందని, దాని వలన పేదప్రజలు మెరుగైన వైద్య సేవలకు దూరం అవుతున్నారనీ అన్నారు. నేడు చాలా మంది ప్రజలు అటు ప్రభుత్వ వైద్యం, ఇటు ప్రైవేటు వైద్యం కాకుండా సోషల్ మీడియా వైద్యానికి ఎక్కువ ఆకర్షితులవుతున్నారన్నారు. సోషల్ మీడియా వైద్యం అ శాస్త్రీయమైందని , అవాస్తమైనవని , ప్రజలు అటువైపు ఆకర్షించకుండా ఎటువంటి రోగమైనా వైద్యులను కలవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్యం వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. అనంతరం జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.
జెవివి జిల్లా కమిటీ ఎన్నిక:
జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులుగా ఎస్వీ రమేష్, ప్రధాన కార్యదర్శి గా అలవాల నాగేంద్రం, ఆర్థిక కార్యదర్శి గా వి.మోహన్ ఎన్నికయ్యారు. విద్య, వైద్యం, చెకుముకి, సాంస్కృతిక, సోషల్ మీడియా రంగాలకు సబ్ కమిటీలను ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి వర్గంతో పాటు, జిల్లా కమిటీ నీ ఎన్నుకున్నారు...

## క్రమ మైనింగ్ పై ఉక్కుపాదం...

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.
- నిబంధనలు ఉల్లంఘించి ఖనిజాలు కొనుగోలు చేస్తే లైసెన్సుల రద్దు..
- వెలుగుమట్ల ప్రాంతంలో అక్రమ మైనింగ్ పై తనిఖీలకు ఆదేశించిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 2 (అక్షరం న్యూస్)
అక్రమ మైనింగ్ ను సహించేది లేదని, ఉక్కుపాదం మోపి, కఠిన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. ఖమ్మం సమీపంలోని వెలుగుమట్ల ప్రాంతంలో అనుమతులు లేకుండా జరుగుతున్న అక్రమ మైనింగ్ కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం, రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి ఆదేశానుసారం రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులచే ఉమ్మడిగా తనిఖీలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. వెలుగుమట్ల పార్కు సమీపంలోని ప్రైవేట్ వెంచర్ పట్టా భూముల్లో స్థానికంగా కొందరు వ్యక్తులు అనుమతులు లేకుండా బరైటీస్ ఖనిజాన్ని తవ్వుతున్నట్లు అధికారులు గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. చిన్న చిన్న గుంతలు తీసి, లభించిన బోల్డర్లను పగలగొట్టి (చిప్పింగ్ చేసి) ట్రాక్టర్ల ద్వారా పక్కనే ఉన్న మినరల్ డీలర్లకు అమ్ముతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందని కలెక్టర్ అన్నారు. మైనింగ్ అధికారులు, ఖమ్మం అర్బన్ మండల తహశీల్దార్ తో కలసి అక్రమ రవాణా జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించి, తవ్వకాల కొలతలను నమోదు చేసుకున్నారని, ఈ అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న పట్టాదారులను, బాధ్యులను గుర్తించే ప్రక్రియ వేగవంతం చేసినట్లు తెలిపారు. అక్రమ మైనింగ్‌కు పాల్పడిన వారిపై నోటీసులు జారీ చేసి, భారీగా పెనాల్టీలు విధించనున్నట్లు, నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఖనిజాన్ని కొనుగోలు చేసే మినరల్ డీలర్ల లైసెన్సులను రద్దు చేయడంతో పాటు కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో హెచ్చరించారు.

## రాష్ట్రప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాజాత



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)అక్టోబరు 02: ప్రజా పాలన వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా మండలంలోని ఇబ్రహీం పూర్ లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు శుక్రవారం కళా ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం, మహిళలకు వడ్డీలేని రుణాలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రూ.500లకే గ్యాస్ సిలిండర్ తదితర సంక్షేమ పథకాలను పల్లె సుద్దులు, పాటలు, కళారూపాల ద్వారా ప్రజలకు పూర్తి స్థాయిలో అర్థమయేటట్లు కళాజాత బృందం సభ్యులు వివరించారు. కార్యక్రమంలో కళాకారులు జనగామ శంకర్, గట్టగళ్ల సంజీవ, బానోతు గణేష్, కారుపోతులు సోమయ్య, కెమిడి కనకరాజు, అనపర్తి స్వప్న, బావంపల్లి చిరంజీవి, బిజ్జరి చంద్రశేఖర్, పన్నీరు కనకరాజు తదితరులు పాల్గొన్నాం.

## జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మానుకోవాలి..

- జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందివ్వాలి..
- టిజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి డిమాండ్..
- ఖమ్మంలో ఆందోళన బాట పట్టిన జర్నలిస్టులు..
- జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని
- టిజేఎఫ్ పోస్టు కార్డు ఉద్యమం..
- గాంధీ జయంతి నాడు జర్నలిస్టుల నిరసన గళం..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 2: (అక్షరం న్యూస్)
జర్నలిస్టుల పట్ల తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి తక్షణమే మానుకోవాలని, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించకపోగా వారి పట్ల చిన్న చూపు చూడడం సరైనది కాదని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. టి యు డబ్ల్యూ జె (టీజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో జర్నలిస్టులు వారం రోజులు పాటు చేపట్టే పోస్ట్ కార్డు ఉద్యమాన్ని శు క్రవారం ప్రారంభించారు. ఖమ్మం కేంద్రంలోని గాంధీ చౌక్ లో గాంధీ జయంతి సందర్భంగా జర్నలిస్టులు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టి గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నేరుగా ఉత్తరాలు చేరే విధంగా జర్నలిస్టులు తమ సమస్యలను ప్రస్తావిస్తూ ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేసి అవి అన్ని ఆసుపత్రులలో అమలు అయ్యే విధంగా చూడాలని, అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని తదితర సమస్యలతో కూడిన ఉత్తరాలను నేరుగా ముఖ్యమంత్రి పేరుతో సీఎం కార్యాలయానికి బట్వాడా చేశారు. గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపిన అనంతరం జర్నలిస్టులు ర్యాలీగా మహిళా డిగ్రీ కళాశాల వద్ద ఉన్న పోస్ట్ ఆఫీస్ బాక్సుల్లో ఉత్తరాలను వేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... గత ప్రభుత్వం 23. 2 ఎకరాల స్థలానికి క్యాబినెట్ ఆమోదం పొంది జీవో తీసుకువచ్చిందని, ఖమ్మం జర్నలిస్టులకు నివాస స్థలాల కోసం ఈ స్థలాన్ని కేటాయించిందని కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జర్నలిస్టులకు ఇవ్వాల్సిన ఇంటి స్థలాన్ని ఇవ్వకుండా తన వెయ్యి రోజుల పాలనను పండగల జరుపుకోవడం సరైదేనా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డుల అంశంలో చిత్తశుద్ధి చూపించడం లేదని, గతంలో జారీ చేసిన హెల్త్ కార్డులు ఏ ఆసుపత్రిలో కూడా పనిచేయడం లేదని, హెల్త్ కార్డులు ఏ హాస్పిటల్ లో పనిచేస్తాయో ఆయా ఆసుపత్రుల వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ప్రభుత్వ మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు మాట్లాడుతూ... న్యాయబద్ధంగా జర్నలిస్టులకు రావాల్సిన ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేయడం మంచిది కాదని, తమకు అవసరం వచ్చినప్పుడు జర్నలిస్టులను ఒక పావుగా వాడుకొని కరివేపాకుల తీసివేయటం మంచి పద్ధతి కాదన్నారు. జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా కూడా జర్నలిస్టు కాలనీకి శిలాఫలకం వేయలేని దుస్థితిలో మన మంత్రులు ఉండటం బాధాకరం అన్నారు. ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసిన వారి పాలనలో జర్నలిస్టు కాలనీకి శిలాఫలకం వేసి సంపూర్ణ సార్ధకత నిరూపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మందులు ఉపేందర్, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, పొన్నె బోయిన పానకాలరావు, పులి శ్రీను, రేపాక యాదగిరి, సీనియర్ జర్నలిస్టు ఉత్కంఠం శ్రీను, కె.వి, మీడియా ఇన్చార్జ్ తిరుపతిరావు, ఉల్లోజు రమేష్, గౌరీ శంకర్ ,మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి, మాధవి, కిరణ్మయి, ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, బత్తుల శంకర్, లింగయ్య, నాగ శేఖర్, పెంటి వెంకటేశ్వర్లు,సాయి, రామకృష్ణ, కళ్యాణ్, ఎన్ టీవీ సాయి, పాశం వెంకటేశ్వర్లు, వెంపటి నాయుడు, బిక్షం, కీర 9 న్యూస్ రమేష్, రవి, శ్రీధర్, పప్పుల వేణుగోపాల్, వెంకన్న, సంగమేశ్వర ప్రసాద్ , నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ చూపిన అహింసా మార్గంలో పయనించాలి



మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా...
హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ అక్టోబరు 02/అక్షరం న్యూస్:-
జాతిపిత మహాత్మాగాంధీ చూపిన అహింసా, సత్య మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని శు క్రవారం మండలంలోని ముల్కనూర్ అంచూరి కన్వెన్షన్‌లో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుధాకర్ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ గుప్తా మాట్లాడుతూ.. గాంధీజీ అహింసా సిద్ధాంతంతో దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు విశేష కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని శాంతి, సోదరభావంతో జీవించాలని సూచించారు.కార్యక్రమంలో ఆంచూరి వెంకటరాజు, గన్ను శ్రీనివాస్, బల్లు రమేష్, భూపతి సుధాకర్, చల్లేటి బిక్షపతి పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609